క్లుప్తంగా

ఉచిత పశువైద్య శిబిరం


పరీక్షలు చేస్తున్న పశువైద్యాధికారి

జమ్మికుంట: మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో పశు వైద్యాధికారి ప్లవన్ ముజుందార్ ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరానికి సోమవారం విశేష స్పందన లభించింది. గ్రామంలోని గేదెలు, ఆవులు, దూడలు, గొర్రెలు, మేకలకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోజ్జం కల్పన, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మానకొండూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న నాగరాజు

మానకొండూరు: బీజేపీ తరఫున మానకొండూరు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలుస్తానని బీజేపీ మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని మురళీధర్‌రావును కలిసి టికెట్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ముప్పై ఏళ్లుగా పార్టీకి ఎనలేని సేవలు చేశానని పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. నిరుపేదలకు బియ్యం పంపిణీ తో పాటు ఆర్థికంగా ఆదుకుంటున్నానని, యువత కోసం క్రికెట్ కిట్లు, క్రీడా సామగ్రి అందజేసి చైతన్యం చేశానని తెలిపారు. తనకు టికెట్ ఇస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు.

బియ్యం అందజేత



రామడుగు: మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ తోట సత్యం రామడుగుకు చెందిన 15 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సోమవారం ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున తన ప్రతినిధిగా చంద అనిల్ అందజేశారని తెలిపారు. దాతకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


నగదు అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన సంగెం బాలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు బాలమిత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు రూ. పదివేలు, 25 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కెమ్మసారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు తీగల రమేశ్, కార్యవర్గ సభ్యులు చెంచల జగత్, చందవేని తిరుపతి, గొడిశాల సురేశ్, కుంట శ్రీనివాస్, ఎర్రోజు ఈశ్వర్, మామిడి సంపత్ హాజరయ్యారు.

పదోన్నతి పొందినవారికి ఘన సన్మానం


సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్

చొప్పదండి: పట్టణానికి చెందిన బొద్దుల గంగయ్య డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది చొప్పదండికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంపై పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం చేనేత సహకార సంఘం ఆవరణలో ఘనంగా సన్మానించారు. పీజీహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన దండె రాజశేఖర్, అనుమల్ల ప్రభాకర్, పోతు ప్రభాకర్, గోరంటల సుదర్శన్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, పట్టణశాఖ అధ్యక్షుడు దండె రాజయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశుని మల్లేశం, దండె క్రిష్ణ, ఇప్పనపల్లి సాంబయ్య, ఎన్నం మునీందర్, దూస రాము, ఎలిగేటి తిరుపతి, దండె లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బాపూజీకి నివాళి

చొప్పదండి: మండలంలో జాతిపిత, మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీ సెంటర్‌లో మహాత్ముడి విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి పూలమాలలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. గుమ్లాపూర్‌లో బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు.

రామడుగు: మండలంలోని వెదిరలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ రాజమల్లయ్య, గోపాల్‌రావుపేటలో సర్పంచ్ సత్యప్రసన్న, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ప్రతినిధులు గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

హుజూరాబాద్: పట్టణ శివారులోని కేసీ క్యాంపులో మహాత్ముడి విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, ఏసీపీ జీవన్‌రెడ్డి, కమిషనర్ సమ్మయ్య నివాళులర్పించారు. వైస్‌చైర్ పర్సన్ నిర్మల, వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ జయంతిని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కన్యాకపరమేశ్వరి కల్యాణ మండప సమీపంలోని గాంధీ విగ్రహం, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. పట్టణంలోని కోర్ట్ ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కోర్టు సబ్ సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి కోర్టు పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించారు.

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని గాంధీ విగ్రహానికి మండల ఆర్ఎంపీ, పీఎం సంఘం బాధ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తాలోని విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు నివాళి అర్పించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

సైదాపూర్: మండలంలోని వెన్కెపల్లిలో గాంధీ విగ్రహానికి ఎస్ఐ ఆరోగ్యం, సర్పంచ్ కొండ గణేశ్ పాలాభిషేకం చేశారు.

ఇల్లందకుంట: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పావని ఆధ్వర్యంలో, రాచపల్లిలో గాంధీ ఆశయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నగేశ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.ఎంపీడీఓ శంకర్, ఎంపీటీసీలు సంజీవరెడ్డి, ఓదెలు పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

గన్నేరువరం: గాంధీ జయంతిని మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.

శంకరపట్నం: కేశపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కొత్తగట్టు గ్రామ పంచాయతీ ఆవరణంలో గాంధీ విగ్రహానికి ఎంపీపీ సరోజన పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీఓ బషీరొద్దీన్, సర్పంచ్ కిషన్‌రావు, ఆలయ చైర్మన్ మల్హర్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్సై సామల రాజేశ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. పోలీసు కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో జయంతి నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, జీపీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


హుజూరాబాద్: స్వచ్ఛభారత్‌లో సీనియర్ సివిల్ జడ్జి డీవీ నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, న్యాయవాదులు


జమ్మికుంట: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కౌశిక్‌రెడ్డి


హుజూరాబాద్: నివాళి అర్పిస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక


చొప్పదండి: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ


ఇల్లందకుంట: చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ


మానకొండూర్: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


హుజూరాబాద్‌రూరల్: ఆర్ఎంపీ, పీఎంపీల నివాళి


గన్నేరువరం: ఖాసీంపేటలో గాంధీ జయంతి


రామడుగు: పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు


సైదాపూర్: క్షీరాభిషేకం చేస్తున్న ఎస్సై, సర్పంచ్


చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఆవరణలో ..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి


జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో రూ.3.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. పలు కుల సంఘాలు, అసోసియేషన్ భవనాలకు భూమిపూజ చేశారు. రజక సంఘం ఆలయానికి, రిటైర్డ్ ఎంప్లాయిస్, గుమస్తా సంఘం, హనుమాన్ దేవాలయం అభివృద్ధి నిధులు, ఆటో ట్రాలీ యూనియన్‌కు భూమి, మార్బుల్ అండ్ గ్రానైట్ అసోసియేషన్‌కు భూమి, ఫెర్టిలైజర్ షాపు సంఘం, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్‌కు భూమి నిధులు, తాపీకార్మిక, బీడీ వర్కర్, పూసవేర్ల, టూవీలర్ల మెకానిక్ సంఘాలకు,పెయింటర్స్ అసోషియేషన్, బీరన్న దేవాలయానికి, హమాలీ సంఘం, యూత్ కమ్యూనిటీహాల్, మేదరి సంఘం , అంగన్‌వాడీ బిల్డింగ్, గౌడ సంఘం, మైనారిటీ హాల్, ఆబాది అంగన్‌వాడీ సెంటర్, కన్జ్యూమర్ ఫోరం అండ్ డిస్ట్రిబ్యూటర్స్‌కు భూమి, నిధులు కేటాయిస్తూ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న, మున్సిపల్ కమిషన్ శ్రీనివాస్, తహసీల్దార్ రజని, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే అవార్డులు


ఉత్తమ పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న రైతులు

చొప్పదండి: రైతుల సహకారంతోనే చొప్పదండి పీఏసీఎస్ జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి నాస్కాబ్ అవార్డు సాధించిందని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి అన్నారు. చొప్పదండి పీఏసీఎస్ జాతీయ స్థాయిలో ఉత్తమ మొదటి పీఏసీఎస్ అవార్డు పొందిన సందర్భంగా చొప్పదండిలోని రైతులు సోమవారం సంఘం ఆవరణలో చైర్మన్ మల్లారెడ్డితో పాటు సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. రూ. పది వాటా ధనంతో పది మంది రైతులతో ఏర్పడిన సహకార సంఘం సేవలు విస్తృతమై జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించే వరకు వెళ్లడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి, గుర్రం భూంరెడ్డి, వెల్మ రాజిరెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, గుర్రం రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో బీఎస్పీని గెలిపిస్తాం


నినాదాలు చేస్తున్న నాయకులు

సైదాపూర్: హుస్నాబాద్‌లో బీఎస్పీ ఎమ్మెల్యేను గెలిపిస్తామని పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్‌లో బీఎస్పీ జెండావిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. 13 వందల మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో దొరల పాలనతో పేదలు మరింత పేదరికంలోకి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు ఎన్నికలప్పుడే పథకాలు గుర్తుకు వస్తాయని, మళ్లీ ఎన్నికలు వస్తున్న వేళ మోసపూరిత హామీలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని, ఈసారి ప్రజలు మోసపోరని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి డేగల వెంకటేష్, జిల్లా మహిళా కన్వీనర్ పులి నీరజ, హుస్నాబాద్ ఇన్‌చార్జీలు శంకర్, భిక్షపతి, అధ్యక్షుడు వెలుపుల రాజు, మండల అధ్యక్షుడు జేరుపోతుల రాజు, ప్రధాన కార్యదర్శి వరుణ్‌కృష్ణ, గ్రామ అధ్యక్షుడు ఏరుకొండ తరుణ్ ఉన్నారు.

●తండ్రి చితికి నిప్పు పెట్టిన కూతురు

హుజూరాబాద్: పట్టణంలోని అన్నపూర్ణ మెస్ వ్యవస్థాపకుడు బొల్లం మొగిలయ్య(55) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. కుమారులు లేకపోవడంతో పెద్ద కుమార్తె చితికి నిప్పుపెట్టిన దృశ్యం స్థానికులను కంటతడి పెట్టించింది. పట్టణంలో మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

●పట్టాదారు పాసుబుక్ రాలేదని దాడి

మానకొండూర్: పట్టాదారు పాసుపుస్తకం రావడం లేదని మండలంలోని ఈదుల గట్టెపల్లి గ్రామానికి చెందిన దానవేని సదయ్యపై అదే గ్రామానికి చెందిన దానవేని రాజయ్య దాడి చేశాడు. ఆదివారం సదయ్య కరీంనగర్ నుంచి ఈదులగట్టేపల్లికి వచ్చి తిరిగి వెళ్తుండగా రాజయ్య గ్రామ పంచాయతీ వద్ద సదయ్యను బైక్‌పై నుంచి లాగి పట్టాదారు పాసుపుస్తకం రావడంలేదు, నీవే కారణమంటూ దాడి చేసి, చంపుతానని బెదిరించాడని, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశానని బాధితుడు తెలిపాడు.

బీజేవైఎం నూతన కార్యవర్గం

చొప్పదండి: చొప్పదండి పట్టణం భారతీయ జనతా యువ మోర్చా నూతన అధ్యక్షుడిగా అనుకారి సాయిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గంగు సంపత్, స్వర్గం కళ్యాణ్, ఉపాధ్యక్షులుగా చల్ల అనూష్, పిట్టల రాజు, బొడిగె శ్రావణ్, ఎముండ్ల రాజును నియమించినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణశాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ తెలిపారు. పట్టణానికి చెందిన పలువురు యువకులు బీజేవైఎంలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ, శ్రావణ్, శివశంకర్, సమరసింహారెడ్డి, కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల సమీక్షా సమావేశం


మాద వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవెంకట్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. వెంకట్‌రెడ్డి మండల, బూత్ కమిటీలు, శక్తికేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో సంస్థాగత్ ఇన్‌చార్జి బింగి కర్ణాకర్, మండల ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి, శక్తికేంద్రం ఇన్‌చార్జీలు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్‌రెడ్డి, అబ్బిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం


బామండ్ల రవీందర్


మాషం ఆంజనేయులు

గన్నేరువరం: తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం గుండ్లపల్లిలో ఆల్ ఇండియా ఖేత్ మజ్దూర్ కిసాన్ సభ జాతీయ నాయకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గన్నేరువరం మండలం చీమలకుంటపల్లె గ్రామానికి చెందిన బామండ్ల రవీందర్ నియామకమయ్యారు. కార్యదర్శిగా మాషం ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా జోగు శంకర్, ఉప్పులేటి పర్శరాములు, మాతంగి మహేందర్, దేవునూరి తిరుపతి, మాతంగి వసంత, జక్కపపల్లి బాబు, కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్లు ఉప్పలయ్య, ఈర్ల పైడి, కిషోర్, దశరథం, సంగీత, అనసూర్య పాల్గొన్నారు.

హత్య కేసు కొలిక్కి వచ్చేనా..?

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో హత్యకు గురైన మహిళ కేసును ఛేదించేందుకు ఉపయోగపడే సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. మొలంగూర్ గ్రామంలో తండ్రికి తాయత్తులు కట్టేందుకు వెళ్లిన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం బీమ్‌పల్లి గ్రామానికి చెందిన గుండారపు ప్రమీల ఆదివారం హత్యకు గురైన విషయం విదితమే. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా మొలంగూర్ శివారులోని ఓ చెట్టుకు అమర్చిన సీసీ కెమెరాలు కనిపించడం లేదు. మండల కేంద్రం కేశవపట్నం, మార్కెట్, వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో పోలీసులకు కేసు సవాల్‌గా మారింది. మొలంగూరు గ్రామం నుంచి తాడికల్ శివాలయం వరకు రోడ్డు వెంట ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు రెండు రోజులుగా పరిశీలిస్తున్నారు. మొలంగూర్‌లోని వైన్స్ షాపుతోపాటు సీడ్ కంపెనీలో రహదారి వైపు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. హత్యకు గురైన ప్రమీల కేసును ఛేదించేందుకు పోలీసులు సీసీ కెమెరాలపై ఆధారపడడం గమనార్హం.

యాభైఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఎక్కడ

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ యాభై ఏళ్ల పాలనలో ఎక్కడ అభివృద్ధి చేసిందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులు, పచ్చునూర్‌లో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించారు. గౌడ, రజక, పద్మశాలీ భవనాలకు శంకు స్థాపన చేశారు. వెల్దిలో గ్రామంలో మహిళా సంఘ భవనం, ఆరోగ్య ఉప కేంద్రం, శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్డు పనులు ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధికి పాల్పడని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో గడపగడపకు తిరుగుతూ పథకాలు గ్యారంటీగా ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారని, వారిమాటలు నమ్మొద్దని సూచించారు. పరోక్షంగా కవ్వంపల్లి సత్యనారాయణపై విమర్శలు గుప్పించారు. గ్రామాల్లో అభివృద్ధికి పాల్పడిన సర్పంచులను సన్మానించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ జీవీ రామక్రిష్టారావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, నర్మెట్ల వసంత, రుద్రారం లక్ష్మీ, ఎంపీటీసీలు ఉండింటి సులోచన, శ్యాంసన్, పిట్టల మమతమధు, మధుసూదన్, లక్ష్మీ, నాయకులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలు కేటాయించాలని ఆందోళన


ఆందోళన చేస్తున్న పాత్రికేయులు

గంగాధర: ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఆందోళనకు దిగారు. కొన్నేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇళ్ల స్థలాల కేటాయింపునకు సహకరించాలని కోరారు. ఆందోళనకు టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం సంఘీభావం తెలిపా. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉండే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఆందోళనలో గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

రహదారి పనులపై నిర్లక్ష్యం తగదు

గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి గన్నేరువరం మీదుగా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు డబుల్ రహదారి పనులపై నిర్లక్ష్యం తగదని వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకుడు సంపతి ఉదయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ...గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణానికి విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆర్భాటంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రోడ్డు పనులను ప్రారంభించి పనులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం, కంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.